నేటి నుండి ఆత్మారామస్వామి బ్రహ్మోత్సవాలు

సంగం మే 28 ప్రభాతవార్త సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలో కొలువైవున్న శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీ ఆత్మారామస్వామి వారి బ్రహ్మోత్సవాలు మే 29 జూన్ 6 వరకు అంగరంగ వైభవంగా జరగ నున్నాయి. 29 వ తేది అంకురారోపణ, 30 వ తేది ధ్వజారోహణ, రాత్రికి శేషవాహనోత్సవం, 31 వ తేది హంసవాహనోత్సవం, జూన్ 1 వ తేది వ్యాళివాహనసేవ, 2 వ తేది హనుమంతసేవ, 3 వ తేది గిన్నెభిక్ష రాత్రికి గరుడసేవ,4 వ తేది కళ్యాణం,రాత్రికి గజవాహనసేవ, 5 వ తేది రథోత్సవం, రాత్రికి చంద్రప్రభ వాహనం 6 పొన్నమానుసేవ,7 గుర్రపువాహనసేవ, 8 ఏకాంతసేవతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.ఈ బ్రహ్మోత్సవాలు తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలిరావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.ఈ ఆలయంలో శ్రీ ఆత్మారామస్వామిని దర్శించుకుంటే భద్రాదిరాముడ్ని దర్శించుకున్న అనుభూతి కలుగుతుందని పెద్దల నమ్మకం.

వైసిపి హయాంలోనే అబివృద్ధికి నిర్వచనం :మెట్టుకూరు

సీతారామపురం మే 28 ప్రభాతవార్త గడిచన 2019 ఎన్నికల ముందు వైసిపి మ్యానిపెస్టెలో పొందు పరిచిన ప్రతి హామిని అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఉదయగిరి నియోజవకర్గం వైసిపి పరిశీలకులు మెట్టుకూరు ధనుంజయరెడ్డి పేర్కున్నారు.మాజీ జడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురావారెడ్డి,రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరక్టర్‌పిసి అల్లూరురాజు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన మండల వైసిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరైయ్యారు.ఈకార్యక్రమానికి వైసిపి కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గోన్నారు.ముందుగా స్థానిక బస్టాండ్ కూడలి వద్దఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీగా మండల పరిషత్ కార్యలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన సభాప్రాంగణానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా మెట్టుకూరు ధనుంజయరెడ్డి మాట్లాడుతు రాష్ట్రంలోని పేద ప్రజలుఅభివృద్ధి చెందాలంటే ముఖ్యమంగా మెరుగైన విద్య,వైద్యం ఉండాలని నూతనంగా రాష్ట్రంలో మరో 17 మెడికల్ కాలేజిలనుఏర్పాటు చేసి వైద్యశాఖలో వేల ఉద్యోగాలను భర్తి చేశారని నాడు-నేడు కింద ప్రభుత్వ ఆసుపత్రులను పాఠశాలల రూపురేఖలు మార్చి కార్పోరేట్‌స్థాయిలో ప్రభుత్వ వైద్యశాల పాఠశాలలను నిలిపిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని అన్నారు. అవ్వాతాతలకు 1 వ తేది ఉదయాన్నే వాలింటరీల ద్వారా ఇంటికి వచ్చి పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందని రేషన్ బియ్యాన్ని ఇంటివద్దకే అందించే సదుపాయం కల్పించడం అమ్మఒడి,వైఎస్ఆర్ చేయూత మహిళలకు వడ్డీలేని రుణాలు,రైతు భరోసా వంటి అనేక పధకాలను ప్రవేశపెట్టి తను చెప్పినవే కాకుండా ప్రజల అవ సరాలను కష్టాలను అర్థం చేసుకొని చెప్పని హామిలు కూడా నెరవేర్చారని కేవలం పేద ప్రజలకోసమే నిరం తరం వైసిపి పనిచేస్తుందని అన్నారు.వర్గ విబేధాలను పక్కన బెట్టి వైసిపి కార్యకర్తలు వైసిపి నాయకులందరు కలిసికట్టుగా పనిచేసి ఉదయగిరి నియోజకవర్గంలో వైసిపి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయనకోరారు. అనంతరం గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవేలో భూములు కోల్పోయి నష్టపోయిన రైతులు ఆయనకు వినతి పత్రాలు అందజేశారు.నష్టపోయిన ప్రతి రైతుకు వైసిపి అండగా ఉంటుందని ఈవిషయాన్ని జిల్లా మంత్రులు, జిల్లా కలెక్టర్,దృష్టికి తీసుకొనివెళ్లి న్యాయం చేస్తానని హామి ఇచ్చారు.అనంతరం గుండుపల్లిలోని పోలేరమ్మ ఆలయం దర్శించుకున్నారు.ఈకార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురువారెడ్డి,రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరక్టర్ బిట్-1 ఎంపిటిసి పిసి అల్లూరురాజు,మాజీ వైస్ ఎంపిపి రామిశెట్టి తిరుపత య్య,గండిపాలెం మాజీ ఎంపిటిసి పాముల రమణయ్య, తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

వింజమూరులో విజిలెన్స్ దాడులు

వింజమూరు,మే28(ప్రభాతవార్త: వింజమూరు మండలంలో శనివారం రాత్రి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పలు వాహనాలపై దాడులు నిర్వహించారు. అధికలోడుతో వెళుతున్న 7వాహనాలకు 4లక్షల పైచిలుకు అపరాధ రుసుం విధించారు. నిబంధనల మేరకు వాహనాలు నడ పాలన్నారు. ఈకార్యక్రమంలో విజిలెన్స్ సిటిఒ విష్ణురావ్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధి సంక్షేమమే వైసిపి లక్ష్యం

ముత్తుకూరు,మే28,ప్రభాతవార్త మత్స్యకారుల అభివృద్ధి సంక్షేమమే వైసిపి లక్ష్యమని వ్యవసాయశాఖ మం త్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అన్నా రు.ఆదివారం ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం పంచాయతీలో రామ్‌నగర్‌లో జరుగుతున్న శ్రీరామనవమి,పోలేరమ్మ తిరుణాలు కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొ న్నారు.రామమందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు మ త్స్యకారులకు ఎనలేని సంబంధం ఉందని అలాగే యువత కూడా నన్ను అభిమానిస్తారని,2004,2009 ఎన్నికల్లో నన్ను పూర్తిగా మ త్స్యకారులు బాగా ఆదరించారన్నారు.ముఖ్యమంత్రి జగ న్మోహన్‌రెడ్డి మత్స్య కారుల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి వారి అభ్యుదయానికికృషి చేస్తున్నార న్నారు.ఆ శ్రీరాముని ఆశీస్సులు గ్రామస్తుల ఆశీస్సులు సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఉండాలని ఆయన కోరారు. ఈ రెండు పండుగలను పండగ వాతావరణం జరుపుకోవడం చాలా సంతోషంగాఉందన్నారు.ఈ కార్య క్ర కమంలో మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్‌రెడ్డి,సచివాలయాల కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్,స్థానిక నాయకులు ,మండల ఉపాధ్యక్షులు చెన్నపరెడ్డి,విజయలక్ష్మీ,కాపులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామదేవత కలువాయమ్మకు విశేషపూజలు

కలువాయి మే 28 ప్రభాతవార్త గ్రామశక్తి స్వరూ పిణి శ్రీకలువాయమ్మ అమ్మవారికి ఆదివారం ప్ర త్యేకపూ జలు నిర్వహించారు.ఆదివారం కావడం లో దూర ప్రాంతాల నుండి భక్తులు పాల్గొని అ మ్మవారిని దర్శించు కొని మొక్కులు చెల్లించారు. ఇందులో భాగంగా గతంలో కలువాయి ఎస్ఐగా విధులు నిర్వహించిన పోలిశెట్టి బాలరంగయ్య కు టుంబసభ్యులు ఆద్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ విశేషపూజలు నిర్వ హించారు.మద్యహ్నం ఆలయం నందు అన్న ప్రసాద వితరణ నిర్వ హించారు. మహిమగల తల్లి కలువా యమ్మ అని ఎన్నో సంవత్సరాల నుండి అమ్మవారికి చెల్లించవలసిన మొక్కలు సమర్పించి కుటుంబ సబ్యులంతా దర్శించుకున్నామని ఆయన తెలిపారు.ఈకార్ య్రక్రమంలో గ్రామం ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

ఐ.ఓ.పి.ఆర్.డి లుగా పనిచేస్తున్న వారికి ఎంపిడివోలుగా పదోన్నతులు

నెల్లూరు అర్బన్,మే28,ప్రభాతవార్త పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి వివిధ మండలాల్లో పరిపాలన అధికారులుగా ఐఓపిఆర్‌డిలుగా పనిచేస్తున్న వారికి ఎంపీడీవోలుగా పదోన్నతులు కల్పించి నెల్లూరు,ప్రకాశం,తిరుపతి జిల్లాలకు బదిలీలు చేస్తూ పిఆర్ కమిషన్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లాకు సంబంధించి ఐదు మంది ఎవోలకు ఎంపీడీవోలుగా పదోన్నతులు కల్పించి ప్రకాశం,తిరుపతి,జిల్లాలకు బదిలీ చేశారు.వీరిలో ఎన్ జగదీష్ ఎవో నెల్లూరు ప్రకాశం జిల్లాకు బీవీ నరసింహారావు,ఎవో తిరుపతి కె షాలేట్‌ఏఒ తిరుపతి పి.ప్రసన్నకుమార్,ఎవో ప్రకాశం ,వైవి నాగేశ్వరరావు ప్రసాద్,ఎవో ప్రకాశం జిల్లాకు బదిలీ చేశారు.నెల్లూరు,ప్రకాశం,తిరుపతి జిల్లాల్లో ఐఓపిఆర్డిలుగా పనిచేస్తున్న అధికారులకు అడహాక్ పద్ధతిలో ఎంపీడీవోలుగా పదోన్నతులు కల్పించి బదిలీలు చేశారు.ప్రకాశం జిల్లాలో పనిచేస్తున్న ఏవి కృష్ణమోహన్‌రావు,రంగ సుబ్బరాయుడులను నెల్లూరుకు తిరుపతి జిల్లాలో పనిచేస్తున్న జి.శ్రీనివాసరావును నెల్లూరుకు నెల్లూరులో పనిచేస్తున్న ఎస్ వసుంధర బి.కల్పనా సులురెడ్డి,జలజాక్షి, ప్రకాశంకు బదిలీ చేశారు.

సర్వేపల్లిని ఆదర్శవంతగా తీర్చిదిద్దుతా

వెంకటాచలం మే 28 ప్రభాతవార్త తనను నమ్మి ఓట్లు వేసి గెలిపిస్తూన్న సర్వేపల్లి ప్రజలను ఎన్నటికి విస్మరించనని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు.సర్వేపల్లి నియోజకవర్గం నుంచి వేలాది మంది జన వాహిని మధ్య బారీ ర్యాలీ,దాడిపోడువునా పూల వర్షంకురిపిస్తూ ,ప్ర జలు జననీరాజనాలు పలుకుతూ జన కెరటాలు అబి .మానులు మంగళవాయిద్యాలు కీళ్లు గుర్రాలు తప్పె ట్లు,కర్ర స్వాముల నడుమ అత్యంత వైభవంగా సర్వేపల్లి నియోజక వర్గంలో గడప గడపకు మన ప్రభుత్వ ముగింపు కార్యక్రమంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు.మంత్రి కాకాణి మాట్లడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలోని 89 సచివాలయాల్లో 194 రోజులు పాటు నిర్వి రామంగా రాత్రి 11 గంటలకు తిరిగి పూర్తి చేసు కోవటం సంతోషంగా ఉందన్నారు.వార్డు సభ్యులు నుండి మంత్రి వరకు గడప గడప కార్యక్రమంలో తిరగడం ప్రజలు సమస్యలను గుర్తించి పరిష్క రించడం జరిగిందన్నారు.ప్రభుత్వ అందజేస్తున్న సం క్షేమా కార్యక్రమంలో ప్రజలకు అందినాయ లేదా అనే విషయాలు తెలుసుకోని అందకుండా ఉంటే సమస్యలను పరిష్కారం చూపడం జరిగింద న్నా రు.రాష్ట్ర చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విదంగా అభివృద్ధి సంక్షేమా పదకాలు పేదల ఖాతాలో నేరుగా జమ చేసి ప్రజలు గుండెల్లో చిర స్థాయిగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారన్నా రు.గడప గడప కార్యక్రమంలో ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు సంతోషం అబీమానం చూపడం జరుగుతుం దన్నారు.దాదాపు 96 వేలు కుటుంబాలను కలవడం గ్రామాల్లో సమస్యలు ఉంటే గుర్తించి కార్యక్రము పూర్తి అయిన వెంటనే గుర్తించిన పనులను పూర్తి చేయటం జరుగుతుందన్నారు.నన్ను చేయి పట్టుకోని నడిపించి కార్యక్రము పూర్తి చేసినందుకు సహ కరించిన ప్రతి ఒక్కరికి దన్యవాదాలు తెలియ జ ేశారు.స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లుర్పించారు.ఈకార్యక్రమంలో సర్వేపల్లి సమన్వయకర్త కోదూరు కల్పలత,సర్వేపల్లి నియోజకవర్గంలో ఐదు మండలాలు ఎంపిపిలు, జడ్పిటిసి సభ్యులు మండల కన్వీనర్లు,సర్పంచ్‌లు ఎంపీటిలు వైయస్ఆర్‌సిపి కార్యకర్తలు పాల్గోన్నారు.

చేజర్లలో భారీ వర్షం

చేజర్ల, మే28ప్రభాతవార్త: చేజర్ల మండలంలో ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో భారీ వడగండ్ల వర్షం తోపాటు గా లులు వీయడంతో మండలంలోని పలు గ్రామాల్లో చెట్లు రోడ్లకు అడ్డంగా విరిగివడిపోయాయి . మరికొన్న చో ట్ల విదుత్ స్థంభాలు నేలకొరిగాయి. మామిడికాయలు నేలరాలాయి. చెట్లు కొమ్మలు విరిగిపోవడంతోపాటు ఇళ్ళపైనున్న రేకులు ఎగిరిపోయాయి. ఒక్కసారిగా గాలి వర్షం రావడంతో ప్రజలు భయాందోళనకు గుర య్యా రు. ఆదూరుపల్లి, పొదలకూరు మార్గ మధ్యంలోను, ఏటూరు సమీపం లోను , ఆదూరుపల్లి-ఓబులాయపల్లి మార్గంలో వావిలేరు సమీపంలోను , ఆదూరుపల్లి-కలువాయి మార్గంలో చౌటపల్లి రోడ్డు సమీపంలోను చెట్లు నేలకొరిగాయి. దీంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది . ప్రయాణీకులు స్థానికుల సహకారంతో రోడ్డుపై అడ్డంగా పడి ఉన్న చెట్లను తొలగించి గమ్యానికి చేరుకున్నారు. విద్యుత్ తీగలు తెగిపోవడంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మరికొన్ని చోట్ల ఇళ్ళపై ఉన్న రేకులు లేచిపోయాయి. మండలంలోని అన్ని గ్రామాల్లోను పెద్ద ఎత్తున నష్టం సంభవించింది.

బాణాసంచా తయారీలో పేలుడు -ఆరుమందికి గాయాలు

చేజర్ల,మే28ప్రభాతవార్త: చేజర్ల మండలం మాముడూరులో అనధికారికంగా బాణాసంచా తయారు చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మంటలు రేగి ఆరుమందికి తీవ్ర గాయాలైనాయి. సంఘటనకు సంబంధించి పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మాముడూరుకు చెందిన ఓ వ్యక్తి అదే గ్రామంలోని పొలాల్లో పేలుడు సంభవించి ఆరుమంది గాయపడ్డారు .వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడం తో రమేష్, మణి, శివలను నెల్లూరులోని ఓ ప్రవేటు వైద్యశాలకు తరలించి చికిత్స చేయిస్తున్నారు . మరో ఇరువురికి స్వల్పగాయాలు కావడంతో వారిని ఆత్మకూరులోని ఓ ప్రవేటు ఆసుపత్రిలో చేర్పించారు. జొన్నవాడకు చెందిన కన్నెమల్లి , దామరమడుగుకు చెందిన బండి మల్లిఖార్జున బాణాసంచా తయారీ సమయంలో రవ్వలు ఎగిరిపడి ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో తప్పించుకోలేక గాయాలపాలయ్యారు. గ్రామంలోని పొలాల్లో బాణాసంచా తయారీ చేస్తూ ఈ ప్రమాదం సంభవించింది. సంఘటనా స్థలంలో ప్రమాదానికి సంబంధించిన ఆనవాళ్ళు కనిపించకుండా చేశారు. ఆ రాత్రి ఆసుపత్రిలో చేరే సమయంలో ముందు అగ్నిప్రమాదం సంభవించినట్లు తెలిపారు. అందరూ అదే నిజమని నమ్మిన తరుణంలో పోలీసులు విచారణ చేపట్టగా అసలు రహస్యం బయటపడింది. చేజర్ల ఎస్ఐ మరిడినాయుడు, సంగం సిఐ రవినాయక్, ఆత్మకూరు డియస్పీ కోటారెడ్డిలు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జొన్నవాడ గోశాలలో ప్రత్యేక పూజలు

బుచ్చి మే 28 ప్రభాతవార్త బు చ్చిరెడ్డిపాళెం మండలంలోని పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానం గోశాల నందు ఆది వారం ఉదయం ఉదయం దేవ స్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయుడు, గోవుల సౌకర్యార్థం ప్రత్యేకంగా తయారు చేయించిన గరుకు స్తంభాలు ఏర్పాటుకు కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్తంభప్రతిష్ట చేయించారు.ఈకార్యక్రమంలో ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు, అర్చకులు పాల్గోన్నారు.

సంక్షేమపథకాలు చేరవేయడంలో వాలింటర్ల పాత్ర కీలకం

సంగం మే 28 ప్రభాతవార్త ప్రభుత్వం అమలు చేసే సంక్షేమపథకాలు ప్రజలకు అందించడంలో వా లింటర్ల పాత్ర చాల కీలకమైనదని ఆత్మకూరు శాసన సభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రశంసిం చారు .మండలకేంద్రమైన సంగంలోని ఎంపిడిఒ కా ర్యాలయంలో జరిగిన వాలింటరీలకు వందనం కార య్రక్రమంలో ఆయన సేవాప్రజ,సే వామిత్ర, సేవా రత్న, పురస్కారాలతో వాలింటరీలను అభినందిం చారు. ప్రభుత్వ సంక్షేమపథకాలు ప్రజలకు చేర వేయడంలో వాలింటరీల పాత్ర చాలా కీలకమని అ న్నారు. రానున్న రాజులలో వాలింటరీలకు వేత నాలు పెంచే అవకాశం ఉందని అన్నారు. ప్రతిపక్షానికి నాలుగు టీవి చానళ్ళు ఉంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి వాలింటరీలు టివి చానళ్ళు అని ఆయన ప్రశంసించారు.ఈ సంద ర్భంగా వాలింటరీలను సన్మానించా రు. ఈకార్యక్రమంలో మంల పార్టీ అద్యక్షులు పులగం శంకర్‌రెడ్డి,కంతాబత్తిన రఘునాథ్‌రెడ్డి,ఎంపిడిఒ గోపి, తహసిల్దారు లక్ష్మీప్రసన్న,ఆనం ప్రసాద్‌రెడ్డి ,సొసైటీ అద్యక్షులు పందిళ్ళపల్లి శివకుమార్‌రెడ్డి,ఆర్‌డబ్ల్యూస్ ఏఇ బ్రహ్మయ్య, ట్రాన్స్‌కో ఏఇ విజయ్‌కుమార్, హౌసింగ్ ఏఇ ఖరిముల్లా,ఎస్ఐ నాగార్జునరెడ్డి, గం గపట్నం చంద్రశేఖరయ్య,కోటంరెడ్డి బాలకృష్ణారెడ్డి, పగడాల రఘురామయ్య, వాసుదే వరెడ్డి,నెల్లూరు కోటారెడ్డి,మానికల చందు,కొల్లిపెంచలరెడ్డి, ముడిమల్లికార్జునరెడ్డి,కరకంబాకం శంకరయ్య,కో ఆప్షన్ సభ్యులు మన్సూర్,ఫణేంద్రరెడ్డి,పట్టా తదితరులు పాల్గోన్నారు.

ప్రతిభావంతులకు ప్రోత్సాహకాలు అందజేసిన మేయర్,కమిషనర్,డిప్యూటీ మేయర్

నెల్లూరు కార్పొరేషన్,మే28,ప్రభాతవార్త పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులను నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్ర వంతి జయవర్ధన్,కమిషనర్ వికాస్‌మర్మత్,డిప్యూటీ మేయర్‌రూప్‌కుమార్ యాదవ్‌లు అభినందిం చారు.మదాల వెంకటేశ్వరరావు ఆదివారం డాక్టర్ సుజాతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక కస్తూరి దేవి స్కూల్ సమీపంలోని ఐ.ఎమ్.ఏ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో కతారి తిరుపాలు స్మారక ప్రోత్సాహక నగదు బహుమతులను విద్యార్థులకు అందజేశారు.విద్యార్థులంతా ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని క్రమశిక్షణతో వాటిని చేరుకోవాలని మేయర్, కమిష నర్,డిప్యూటీ మేయర్‌లు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ పాఠశాలల ప్రధానోపాధ్యా యులు,విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.,

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

నెల్లూరు మే 28, ప్రభాతవార్త-వైద్యం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందు తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని తెలు గుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నె ల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్.అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, స్వర్గీయ నందమూరి.తారకరామారావు శతజయంతి సందర్భంగా, ఆదివారం తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాయంలో ఆయన విగ్రహానికి పూల మా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నగరంలోని నర్తకిసెంటర్‌లో మాజీమంత్రి తాళ్ళ పాక.రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శతజ యంతి వేడుకల్లో అబ్దుల్ పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేకు కట్ చేసి, పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో జరు గుతున్న మహానాడు కార్యక్రమంలో నభూతో నభ విష్యత్తు అన్న చందంగా ఉందని, గత ఏడాది ఒం గోలులో జరిగిన మహానాడుకు రెండింతలు ఘ నంగా జరుగుతోందన్నారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా రాష్ట్రం నలుమూలల నుండి నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు తరలివస్తున్నారని అందుకు శనివారం జరిగిన సభే నిదర్శనమన్నారు. ప్రజలు రాక్షసపాలన నుండి విముక్తిని కోరుకుంటు న్నారని, మంచిరోజులు వచ్చి కష్టాల నుంచి బయ టకి రావాలనుకుంటున్నారన్నారు. తమ బిడ్డలకు ఉద్యోగాలు లేక తల్లిదండ్రులు క్షోభిస్తున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి విచిత్ర పాలనలో గొప్పవారు మరింత గొప్పవారు అవుతున్నారని అది కూడా కేవ లం వైసీపీ నాయకులేనని అబ్దుల్ ఆరోపించారు. మి గతా వారంతా పేదవారుగా మిగిలిపోతున్నార న్నారు. సానుభూతితో పాపభీతితో ఏపీకి రాజును తయారు చేశారని, పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను రద్దుచేసే రాజును తెచ్చుకోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రానికి పట్టిన గ్రహణం త్వరలోనే వీడిపోనుందన్నారు. ఎన్టీఆర్ యుగపురుషుడని ఆయన ఒక రీల హీరో కాదని యాన రియల్ హీరో అని అన్నారు. ఎన్ని ప్రభు త్వాలు మారినా రామారావు తెచ్చిన సంస్కరణలకు తిరుగులేదన్నారు. టీడీపీని ప్రొత్సాహించేందుకు ట డీపీ పార్టీతో మమేకం అయ్యేందుకు మహానాడుకు లక్షలాదిమంది హాజరై విజయవంతంచేస్తున్నా రన్నా రు. టీడీపీ అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజల తల రాతలు మారిపోనున్నాయన్నారు. ఈకార్యక్రమం లో నగర ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి, తాళ్ళ పాక.అనూరాధ, పనబాక.భూలక్ష్మి, మన్నెం. పెంచలనాయుడు, నన్నేసాహెబ్, బివి.లక్ష్మి, శ్రీదేవి, బ్రహ్మంగుప్తా, సుశీలమ్మ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తవెల్లంటిలో దివంగత నందమూరి.తారకరా మా రావు శతజయంతిని పురస్కరించుకుని నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్ సూచన మేరకు రూరల్ నియోజకవర్గంలోని కొత్తవెల్లంటి గ్రామంలోని టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో, 12వ క్లస్టర్ ఇన్‌చార్జ్ జలదంకి.సుధాకర్ ఎన్టీఆర్ విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనం తరం పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్ర మంలో నాయకులు బెల్లం.శ్రీనివాసరెడ్డి, రా మ్మోహ న్‌రెడ్డి, కైపు.కృష్ణారెడ్డి, జంపాల.వెంకటరమ ణారెడిడ, మురళి, పెంచలయ్య, నరసయ్య, రూ రల్ నియోజకవర్గంలోని పలుగ్రామాల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

సంయుక్త సేవా సంస్థ 4వ వైద్యశిబిరాన్ని ప్రారంభించిన డాక్టర్ శ్రీధర్

కావలి, మే 28 ప్రభాతవార్త కావలి పట్టణం తుఫాన్‌నగర్‌లోని శ్రీ పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాలలో ఆదివారం సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 4వ వైద్యశిబిరాన్ని కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.శ్రీధర్ ప్రారంభించారు. ఈ వైద్యశిబిరంలో డాక్టర్ శ్రీధర్‌తో పాటు డాక్టర్ సుధీర్‌కుమార్, డాక్టర్ పి.శివప్రసాద్, డాక్టర్ ఆరికట్ల ఉమాచంద్‌లు పాల్గొని పేదలకు వైద్య పరీక్షలు అందజేశారు. ఉచితంగా షుగర్ పరీక్షలు, రవి నర్సింగ్ హోమ్ సహకారంతో బిపి, రక్తశాతం పరీక్షలు నిర్వహించారు. కావలి రెడ్‌క్రాస్ సహకారంతో ఉచితంగా బ్లడ్ గ్రూపులు నిర్వహించారు. నెల్లూరు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం, కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌ల సహకారంతో జి.వంశి, డి.శ్రీనాథ్, ఎన్.శ్రీరాంబ్రహ్మం, జె.గంగాధర్, బి.భాగ్యరాజ్, జి.అనిల్‌కుమార్, ఎన్.నరేష్, జి.సుజన్, టి.శివకుమార్, ఎన్.కృష్ణకిషోర్‌ల దాతృత్వంతో ఈ ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంధం ప్రసన్నాంజనేయులు, గంగపట్నం సురేంద్ర, యం.అజిత్‌బాబు, యం.వి.యన్.ప్రసాదరావు, టి.సాయితేజ, షేక్ ఖాదర్‌బాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

రాపూరులో ఏన్టీఆర్ శతజయంతి వేడుకలు

రాపూరు,మే28ప్రభాతవార్త మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ నందమూరి తారకరామారావు శతజయంతివేడుకలను ఆదివారం రాపూరులో పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తిరుపతి పార్లమెంట్ మైనారిటీ ఉపాధ్యక్షుడుషేక్ ముక్తియార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వెంకటగిరి మాజీ యంఎల్ఎ కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకునిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏన్టీఆర్ చిత్రపఠానికి పూలమాల వేసి,కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సయ్యద్ ఖాజామోహిద్దీన్,బోమ్మిరెడ్డి రవీంద్రా రెడ్డి, గజరా వేణుగోపాల్,షేక్ అహమద్,సంకల పాపయ్య,సయ్యద్ కరీం, పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు వున్నారు.

రాపూరు 108లో కవల పిల్లల ప్రసవం

రాపూరు,మే28ప్రభాతవార్త మండలంలోని పెనుబర్తి గ్రామానికి చెందిన మహాలక్ష్మి అనే గర్భవతి ఆదివారం రాపూరు 108లో కవల పిల్లలకు ప్రసవించింది. పెనుబర్తి గ్రామానికి చెందిన ఈ మహిళకు 7వ నెలలోనే నోప్పులు రావడంతో సమాచారం అందుకున్నరాపూరు 108 ఆమెను రాపూరుకు తీసుకోని వస్తుండగా మార్గమద్యంలో పురిటినోప్పులు ఆధికంగా వుండటంతో 108ఇయంటీ నవీనా చాకచక్యంగా కాన్పు చేసింది. ప్రసవ సమయంలో పిల్లలు ఎదురుకాళ్లతో బోడ్డు ప్రేగు వేసుకోని వుండటంతోఇయంటీ నవీనా జాగ్రత్తగా కాన్పు చేసంది. అనంతరం 108 ఇఆర్‌సిపి డాక్టర్ సలహా మేరకు తల్లిబిడ్డలకు వైద్యంఅందిస్తూ వారిని జాగ్రత్తగా రాపూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు వారు బరువు తక్కువగా వుండటంతో వారిని నెల్లూరు చిన్నపిల్లల ఆసుపత్రికి తరలించారు. పెల్లి జరిగిన 13 సంవత్సరాల తరువాత పిల్లలు పుట్టడంతో అందుకు తనకు జాగ్రత్తగా కాన్పు నిర్వహించిన 108 ఇయంటీకి నవీనాకి, పైలెట్ అబ్దుల్ ఖాధర్‌కు బాలింత,వారి కుటుంభసభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

క్రమం తప్పకుండా వ్యాయామం ద్వారా ఆరోగ్యం

రాపూరు,మే28ప్రభాతవార్త క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యవంతంగా వుండవచ్చని రాపూరు గ్రంధలయ ఆధికారిణిధనమ్మ తెలిపారు. వేసవి శిక్షణా తరగతులలో బాగంగా గ్రంధాలయానికి వచ్చిన విద్యార్థులచే ఆమె ఆదివారం వ్యాయామ చేయించారు. ఇలా చేయడం ద్వారా శరీరానికి శ్రమ కలిగి శరీరంలో వున్న అనవసరమైన కోవ్వు పదార్థాలు తోలగి పోయిఆరోగ్యంగా వుండేందుకు దోహద పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయం సహాయకుడు వెంకటేశ్వర్లుతదితరులున్నారు.

మాదిగలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్న రాజకీయ పార్టీలు

రాపూరు,మే28ప్రభాతవార్త కోన్ని రాజకీయ పార్టీలు మాదిగలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయని వెంకటగిరి నియోజకవర్గంయంఆర్‌పిఎస్ ఇన్‌చార్జ్ గోవిందు రంగయ్య అన్నారు.టార్గెట్ 50 డేస్ గో టు ద విలేజ్ కార్యక్రమంలో బాగంగా ఆదివారం రాపూరు మండలంలోని రామిదేవిపల్లి అంబేద్కర్ నగర్‌లో యంఆర్‌పిఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోన్ని రాజకీయ పార్టీలు మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వకుండా కేవలంఓటు బ్యాంకుగా చూస్తున్నాయన్నారు. వీటిని ఎదుర్కోని పోరాడేందుకు జూన్ నెల 2వ తేది రాపూరులో నిర్వహించే నిరసన ర్యాలీకి మండలంలోని మాదిగ సోదరులంతా హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువరుయంఆర్‌పిఎస్ నేతలు వున్నారు.

ఎన్నికల్లో బిజేపి గెలుపే లక్ష్యంగా పని చేయాలి

రాపూరు,మే28 ప్రభాతవార్త రాబోయే సార్వత్రిక ఎన్నికలలో బిజేపి గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు,కార్యకర్త పనిచేయాలని వెంకటగిరినియోజకవర్గం బిజేపి ఇన్‌చార్జ్ ఎస్.ఎస్.ఆర్ నాయుడు కోరారు. ఆదివారం రాపూరులో మండల కార్యవర్గ సమావేశాన్ని ఆయననిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్టంలో అమలు అవుతున్న ఉపాధి హామీ పధకం,ఇండ్ల నిర్మాణాలు,రైతు భరోసా,తాగునీటి సదుపాయల కల్పన వంటి పధకాలకు కేంద్రంలోని బిజేపి ప్రభుత్వమేనిధులు ఇస్తున్నట్లు తెలిపారు. అయితే సోమ్ము ఒకరిది,సోకు ఒకరిది అన్న చందాగా రాష్ట ప్రభుత్వం పేర్లు మార్చిఆ పధకాలను తమవిగా ప్రచారం చేసుకుంటుందని తెలిపారు. రాష్టం మరింత అభివృద్ధి చెందాలంటే భారతీయ జనతా పార్టీ అధికారం చెపట్టినప్పుడే జరుగుతుందని తెలిపారు. ఆ దిశగా నాయకులు,కార్యకర్తలు కార్యాచరణ రూపోందించికోనిగెలుపు కోసం ఇప్పటి నుండి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజేపి మండల నాయులు వున్నారు.

వాలంటీర్లను సత్కరించిన ఎమ్మెల్యే

కావలి, మే 28 ప్రభాతవార్త సచివాలయ వాలంటీర్లను కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఘనంగా సత్కరించి అభినందించారు.కావలి పట్టణంలోని 28,33,37 తదితర వార్డులకు చెందిన సచివాలయ వాలంటీర్లను సేవా పత్రాలతో ఆదివారం ఎమ్మెల్యే దుశ్శాలువాలతో సత్కరించి పూలబొకెలు అందజేశారు.ఈ వాలంటీర్లను పేరుపేరున పలుకరిస్తూ వారి సేవల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాకరంగా సచివాలయాల వ్యవస్థను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా వున్న సచివాలయ వాలంటీర్లు అంకితభావంతో పనిచేసి మంచిపేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, దామిశెట్టి సుధీర్‌నాయుడులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. దుశ్శాలువాతో సత్కరించి పూలబోకె అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు కనపర్తి రాజశేఖర్, వడ్లమూడి వెంకటేశ్వర్లు, మండలి వెంకట కృష్ణారావు,కనమర్లపూడి వెంకట నారాయణ,బొగ్గవరపు వెంకటేశ్వర్లు(బివి), డేగా రామయ్య యాదవ్,పండిటి కామరాజు, నున్నా మురళి, అమరా శ్రీనివాసులు, కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, దావులూరి పవిత్రన్, రెడ్‌క్రాస్ డాకారపు రవిప్రకాష్, ముస్సిపల్ డిఇ శ్రీనివాసరావు, సిఎస్ డిటి పొనుగోటి వెంకట్రామిరెడ్డి, వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీసులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించిన గుంటూరు రేంజ్ ఐజిపి

నెల్లూరు(క్రైం),మే28ప్రభాతవార్త జిల్లాలోని పోలీసులతో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని ఆదివారం గుంటూరు రేంజ్ ఐజిపి పాలలాజు,జిల్లా ఏస్పీ డాక్టర్ కె.తిరుమళేశ్వర రెడ్డితో కలసి నిర్వహించారు. సమావేశానికి వచ్చిన ఐజిపికి జిల్లా ఏస్పీ పూలగుచ్చంఆందజేసి స్వాగతం పలికారు. అనంతరం నేర సమీక్షలో జిల్లా యొక్క బౌగోళిక పరిస్థితులు,పోలీస్ స్టేషన్‌లు, సిబ్బంది జువివరాలు, శాంతి భద్రతలు,పెండింగ్ కేసుల వివరాలు,జిల్లా పోలీసుల పనితీరు,పోలీసుల సంక్షేమానికి తీసుకుంటున్నచర్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఫోక్సో కేసులు,మహిళలకు సంబందించిన కేసులు,రోడ్డు ప్రమాదాలు,ప్రాపర్టీ కేసులు,మిస్సింగ్ కేసులు అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఐజిపి ఆదేశించారు. పెండింగ్ కేసులను హెతుబద్దంగా విశ్లేషించి తగ్గించాలన్నారు. పోలీస్ స్టేషన్‌లను ఆశ్రయించే భాదితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించిన్నినుమ్రైతమైన భాషతో మాట్లాడాలని,వారితో మమేకమై సమస్యలను ఓపికగా విని,తద్వారా న్యాయం జరుగుతుందన్న నమ్మకాన్ని బాదితులకు కల్గించాలన్నారు. మహిళలు,చిన్నారులు,బాలికల ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మొదటి ఐదు స్థానాలలో వున్న పోలీస్ స్టేషన్ పరిధిలి రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, విజిబుల్ పోలీసింగ్,పెట్టి కేసులు,ఎన్ఫోర్స్‌మెంట్ వర్క్ పై దృష్టి సారించాలన్నారు.తద్వారా నేరలు అధుపుకు దోహద పడుతుందని చెప్పారు. ప్రత్యేకశ్రద్దతో గ్రేవ్ కేసులలో పూర్తి స్థాయిలో విచారణ దర్యాప్తు చేసి ఖచ్చితమైన ఆదారాలతో కోర్టుకు సమర్పించి ముద్దాయిలకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆడిషనల్ ఏస్పీ ఆడ్మిన్ హిమావతి తదితరులున్నారు.

సైనెడ్ మింగి వ్యక్తి ఆత్మహత్య

నెల్లూరు(క్రైం),మే28ప్రభాతవార్త కుటుంబహలతో సైనెడ్ మింగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం నెల్లూరు కామాటివీదిలోజరిగింది.షేక్ షాజిద్(26),పశ్చిమబెంగాల్ నుండి సుమారు 15 సంవత్సరాల కిందట నెల్లూరు వచ్చి బంగారు పని చేసుకుంటూజీవనం గడుపుతున్నాడు. ఈ క్రమంలో మృతుని బార్య మృతుడు సోదరుడైన షేక్ సాహెబ్ నాసిర్‌కు పోన్ చేసి తనకుతన భర్తకు చిన్న వివాదం జరిగిందని,వెంటనే తన భర్త ఇంటినుండి వెల్లిపోయాడని, తనకు పోన్ చేసి తాను సైనైడ్ మింగి చచ్చిపోతానని బెదిరించాడని తెలిపింది. దీంతో సాహెబ్ నసీర్ వెంటనే తన తమ్ముడు షాజిద్ బంగారు అంగడివద్దకు వెల్లి చూడాగా తమ్ముడు తలపట్టుకోని కూర్చోని వున్నాడని, ఎమైంది అని అడుగగా తాను సైనైడ్ మింగినట్లుతెలిపాడన్నారు. దీంతో వెంటనే చికిత్స నిమిత్తం భాదితుడిని రామచంద్రారెడ్డి ఆసుపత్రికి తరలించగా వారు ప్రభుత్వఆసుపత్రికి తీసుకెల్లమని చెప్పడంతో నెల్లూరులోని పెద్ద ఆసుపత్రికి తీసుకు వెల్లగా పరిశీలించిన వైద్యులు అప్పటికేఅతను మృతి చెందినట్లు తెలిపారు. దీంతో మృతుని సోదరుడి ఫిర్యాదు మేరకు నెల్లూరు చిన్నబజారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాహన కాలుష్యాన్ని తగ్గిదాం...పర్యావరణాన్ని కాపాడుదాం

కావలి, మే 28 ప్రభాతవార్త వాహన కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడేందుకు వాహనచోదకులు పాటుపడాలని కావలి మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ సుందరరావు పిలుపునిచ్చారు. ఆదివారం కావలి పట్టణంలోని పలు ప్రధాన రహదారులపై కాలుష్యంపై అవగాహన కల్పించారు. ప్రతి సెంటర్‌లో వాహనాలను ఒక నిమిషం పాటు ఆపి వాహనదారులకు కాలుష్యం నివారణపై వివరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వాహనాలు వదిలే కాలుష్యాన్ని మనుషులు పీలిస్తే మెదడు, లివర్,ఊపిరితిత్తులు, నాడి, గుండె జబ్బులు, పలు రకాల ఇతర వ్యాధులకు గురవుతున్నారన్నారు. ఈ నెల 30,31వ తేదిలలో వాహనాలలో ఎక్కువుగా పొగ వస్తున్న వాటిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు చేశారు. సిగ్నల్ పడిన సమయంలో వాహనాల ఇంజన్లు ఆపు చేయాలని తెలిపారు. ప్రతి ఒక్క వాహనదారుడు కూడా నిబంధనలు పాటించి కాలుష్యాన్ని అరికట్టిన నాడు మన ఊరుతో పాటు రాష్ట్రం కూడా సస్యశ్యామలమవుతుందని బ్రేక్ ఇన్స్ పెక్టర్ సుందరరావు తెలిపారు.

శ్రీగంగమ్మతల్లి ఆలయానికి ముదిరాజుల విరాళం

అనంతసాగరం,మే28ప్రభాతవార్త: మండలంలోని సోమశిల గ్రామంలో గౌతమబుద్ధనగర్‌లో వెలసియున్న శ్రీగంగమ్మతల్లి ఆలయ అభివృద్ధికి ఆదివారం టిడిసి సీనియర్ నాయకుడు యోగు పెంచలయ్య ఆధ్వర్యంలో సోమశిల ముదిరాజుల సంఘం నాయకులు , టిడిపి నాయకులు సోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మెన్ రాపూరు సుందరరామిరెడ్డి విరాళలు కమిటీ సభ్యులు బల్లి చంద్రశేఖర్‌కు అందజేశారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు మల్లికార్జ్జ్, వెంకటేశ్వర్లు, పెంచలయ్య, కృష్ణయ్య , పెంచలయ్య, టిడిపి నాయకులు పి.మురళి, ముక్కు నాగరత్నం , పోకల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి భవన నాణ్యతాపరీక్ష

జలదంకి,మే28,ప్రభాతవార్తః జలదంకి మండలం గట్టుపల్లి ప్రాదమిక ఆరోగ్యకేంద్ర నూతన భవన నాణ్యతాపరీక్షలు చేపట్టారు. కావలి రోడ్డు భవనాలశాఖ డి.ఇ నాగేంద్రబాబు పర్యవేక్షణలో ఈటెస్టింలు నెల్లూరుకు చెందిన పరీక్షా ప్రయోగశాలకు చెందిన నిపుణులు నిర్వహించారు .గతమూడు రోజులనుంచి జరుపుతున్న పరీక్షలు ఆదివారంతో ముగిశాయి.ఫలితాలు త్వరలో వస్తాయని డి.ఇ తెలియజేశాడు.బిల్డింగ్ పనులు కాంట్రాక్టర్ నాసిరకంగా చేపడుతు న్నాడని అధికారులకు గ్రామానికి చెందిన కొందరు ఫిర్యాదుచేసివున్న నేపద్యంలో సామార్థ్యపు పరీక్షచేపట్టినట్లు ఆయన వివరించారు.

వాసవి క్లబ్ రిజనల్ చైర్మన్ అవెరెనెస్ విజిట్

బుచ్చి మే 27 ప్రభాతవార్త: బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని శ్రీవేణుగోపాలస్వామి సన్నిధిలో వాసవిక్లబ్ రిజినల్ చైర్మన్ అవెర్‌నెస్ విజిట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి రిజియన్ చైర్మన్ యిడపలపాటి వరప్రసాద్,వాసవిక్లబ్ జోన్ చైర్మన్ మాకం సత్యనారాయణ ముఖ్య అతిధులుగా వ్యవహరించారు. బుచ్చిరెడ్డిపాళెం వాసవిక్లబ్ ప్రెసిడెంట్ కారంశెట్టిప్రసాద్, సెక్రటరీ గాదంశెట్టి శ్రీనివాసులు, ట్రెజరర్ మాలపాటి రవికుమార్, బిజెపి సీనియర్ నాయకులు ఇనుగూరుబాలయ్య, బిజెపి నాయకులు ముల్లంగి వెంకటేశ్వర్లు, మాజీ అద్యక్షులు సోల్లేటి ప్రభాకర్ ,ఉపాధ్యాక్షులు బచ్చు సుబ్బారావు, నారాయణ నరసింహం, చిన్నసుబ్బారావు ఈ సమావేశంలో పాల్గోన్నారు.సమావేశంలో పలు అంశాలు చర్చించారు. సీనియర్ ఆర్యవైశ్య ప్రముఖులు ఇనుగూరు బాలయ్య మాట్లాడుతు వాసవీ క్లబ్ ఆద్వర్యంలో మంచి మంచి సేవా కార్యక్రమాలు చేయాలని ఆయన సూచించారు.వేసవి సమయంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం పెద్దఎత్తున మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యనాయకులు యిమ్మడిశెట్టి గోవిందయ్య, బండారు వేణుగోపాల్,పబత్తి సురేంద్ర తదితరులు పాల్గోన్నారు.

నేడు విద్యుత్ డిఇ కార్యాలయం వద్ద నిరాహారదీక్ష

కావలి, మే 28 ప్రభాతవార్త: కావలి విద్యుత్ డిఇ కార్యాలయం వద్ద సోమవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిరాహారదీక్ష చేస్తున్నట్లు విద్యుత్ కాంట్రాక్టర్ రామిరెడ్డి కృష్ణారెడ్డి తెలిపారు. కావలి రూరల్ సెక్షన్‌లో కరెంటు పనులు ఇవ్వకపోవడంతో ఈ నిరాహారదీక్ష చేపడుతున్నట్లు తెలిపారు.

సంఘటిత పోరాటంతో సమస్యలు పరిష్కారం

నెల్లూరు, మే 28 ప్రభాతవార్త : అపరిష్కృత సమస్యలు పరిష్కారం కావాలంటే సంఘటిత పోరాటం వల్లే సాధ్యమవుతుందని సీమాంధ్ర ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పందిటి సుబ్బయ్య పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని జాకీర్‌హుస్సేన్‌రోడ్డు, సత్యనారాయణపురంలోని ఎస్‌వివిఆర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం ఉదయం మాదిగల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా సుబ్బయ్య పాల్గొని మాట్లాడుతూ పాతికేళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నప్పటికీ పాలకవర్గాల్లో ఎలాంటి చలనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో మాత్రం అన్ని రాజకీయ పార్టీలు మాదిగల సమస్యలు పరిష్కరిస్తామని హామీలైతే ఇస్తున్నారే తప్ప ఎన్నికల్లో గెలిచాక తమ సమస్యలు పరిష్కరించడంలో మీనమేషాలు వేస్తున్నారని ఆరోపించారు. మాదిగలను ఎన్నికల్లో సమయాల్లో ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. మాదిగలంతా సంఘటితంగా పోరాటం చేసి రాన్ను ఎన్నికల్లో మాదిగలను మోసం చేసే రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెప్పి తమ సత్తా ఏమిటో చూపాలని పిలుపునిచ్చారు. ఇందుకు రాష్ట్రంలోని మాదిగలంతా ఒకే గొడుగు కింద చేరినప్పుడే సాధ్యమవుతుందని పందిటి సుబ్బయ్య పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో మాదిగలకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించి అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పరిచేలా ఎన్నికల మానిఫెస్టోలో పొందుపరిచే రాజకీయ పార్టీకే సంపూర్ణ మద్దతు ఇస్తామని ఆయన ప్రకటించారు. ఏపీలోని 26 జిల్లా కేంద్రాల్లో బాబు జగజ్జీవన్ రాం భవనాలను ప్రభుత్వమే నిర్మించి అన్ని మౌలిక వసతులు కల్పించాలని సుబ్బయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మాదిగల జనాభా ప్రాతిపదికన 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో శాసనసభ, పార్లమెంటు స్థానాలు కేటాయించడంతోపాటు నామినేటెడ్ పదవులను సైతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటినుంచే భవిష్యత్ కార్యచరణ రూపొందిస్తున్నానని, రాష్ట్రంలోని జిల్లాల వారీగా మాదిగల ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నామని, ఈ సమావేశాలు పూర్తయ్యాక రాష్ట్ర వ్యాప్తంగా మాదిగల ఆత్మీయ సమావేశం నిర్వహించి ఆ సమావేశంలో అందరి అభిప్రాయాలను సేకరించి తద్వారా రాజకీయ భవిష్యత్ కార్యచరణ సిద్ధం చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ మాజీ డైరెక్టర్ బద్దెపూడి రవీంద్ర, ప్రముఖ న్యాయవాది, ఎంఆర్‌పిఆఎస్ సీనియర్ నాయకులు కాకి శ్రీనివాసులు, బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాసులు, మన ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లాల శ్రీనివాసులు, మహిళా విభాగం అధ్యక్షురాలు పల్లాల సునీత, పి. వెంకటేశ్వరరావు, కుడుముల సుబ్బయ్య, విజయకుమార్, బద్దెపూడి వెంకటరావు, గడ్డం శేఖర్, చింతగుంట శ్రీనివాసులు, నాగేశ్వరరావు, జాలాది శ్రీనివాసులు, రఘు, చిన్నయ్య, రవి, సీమాంధ్ర ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రజిక సాధికారత పార్లమెంట్ సభ్యులుగా వల్లూరు

బుచ్చి మే 28 ప్రభాతవార్త: బుచ్చిరెడ్డిపాళెం లోని టిడిపి బిసివిభాగానికి చెందిన వల్లూరు శ్రీనివాసులు రజిక సాధికారత పార్లమెంట్ సభ్యులుగాఎంపికైయ్యారు. పార్టీ జాతీయ అద్యక్షులు నారా చంద్రబా బునాయుడు, యువనేత నారాలోకేష్, పార్టీ రాష్ట్ర అద్యక్షులు కింజరపు అచ్చంనాయుడు, పోలెట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి , మాజీ జిల్లా అద్యక్షులు బీదరవిచంద్ర ,జిల్లా అద్యక్షులు అబ్దుల్ అజీజ్,కోవూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు,మాజీ శాసనసభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి,నియోజవర్గం ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి సహకారంతో తనకు ఈ బాద్యతులు అప్పగించారని ఆయన తెలిపారు. పార్టీ అభ్యున్నతికోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. తనపై అపారనమ్మకంతో ఈ బాద్యతలు అప్పగించిన నేతలందరికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

బొందిలి సంఘం వివాహ పరిచయ వేదిక

కావలి, మే 28 ప్రభాతవార్త : బొందిలి కులస్తులకు జూన్ 25వ తేది వివాహ పరిచయ వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కావలి పట్టణ బొందిలి సంఘం నేతలు తెలిపారు. కావలి పట్టణ బొందిలి సంఘం కార్యవర్గ సమావేశం ఆదివారం పట్టణ అధ్యక్షులు ఆర్.బి.నాగరాజుసింగ్ నివాసంలో జరిగింది. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు ఆర్.సూర్యనారాయణసింగ్, కార్యదర్శి ఆర్.సుభాన్‌సింగ్, పి.రతన్‌సింగ్‌లు మాట్లాడారు. జూన్ 25వ తేది ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కావలి ఎవిఎస్ మినీ ఫంక్షన్ హాలులో వివాహ పరిచయ వేదిక, ఎపి స్టేట్ బాడీ మీటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాల్ని బొందిలి కులస్తులు జయప్రదం చేయాలని కోరారు. కులస్తులు ఐక్యమత్యంగా వుండి మన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

కోవూరు, మే 28 ప్రభాతవార్త : కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ చంద్రమౌళి నగర్ కాలువ సమీపంలోని లేఅవుట్‌లో ఆదివారం గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతిచెంది ఉన్నాడు. ఒంటిపై కేవలం షార్ట్ తప్ప ఎటువంటి దుస్తులు లేవు. వయస్సు సుమారు 40 నుంచి 50 సంవత్సరాలు ఉంటుందని గ్రామ రెవెన్యూ అధికారి రమణయ్య తెలిపారు. ఈ మేరకు కోవూరు పోలీసులకు సమాచారం అందించారు.

ఎన్టీఆర్ పెట్టిన పథకాలు దేశానికే ఆదర్శం

కోవూరు, మే 28 ప్రభాతవార్త : రాజకీయాలకు కొత్త అయినా ముఖ్యమంత్రిగా ఆయన ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, తెలుగుజాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ పేరు చిరస్థాయిగా ఉంటుందని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరులోని పార్టీ కార్యాలయంలో ఆదివారం టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ మహనీయుడు పార్టీ స్థాపించి 40 సంవత్సరాలు పూర్తికావడమే కాకుండా ఆయన శత జయంతి ఉత్సవాలను సంవత్సరమంతా నిర్వహించాలని పార్టీ నిర్ణయించిందన్నారు. దేశంలోనే మొట్టమొదట పేవారికి రేషన్ కార్డు , వృద్ధులు , వితంతువులు, వికలాంగులకు పెన్షన్ ఇచ్చి , మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన నేత ఆయనే అన్నారు. ఆయన నటుడుగా , నిర్మాతగా, దర్శకుడిగా సినీరంగంలోనూ, రాజకీయ రంగంలోనూ ఆయన చేసి కృషి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఆయన గురించి నేటి యువతకు తెలియాల్సిన అవసరం ఉందని, అందుకే తెలుగుదేశం పార్టీ ఆయన శతజయంతి ఉత్సవాలను సంవత్సరమంతా నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామారావు, సత్యనారాయణరెడ్డి, శివకుమార్, భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, గోపాల్, విజయ్, నరసింహ, మురళీకృష్ణారెడ్డి, రాంబాబు, వెంకయ్య, శ్రీనివాసులు, ఉయ్యూరు వేణు, శ్రీహరి, అశోక్, వెంకటేష్, నాగరాజు, నాసిర్, తదితరులు ఉన్నారు.

వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు తప్పవు

కోవూరు, మే 28 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం వేసవి సెలవులను విద్యార్థులకు ఇచ్చిందని, ఈ సమయంలో ప్రైవేట్ పాఠశాలలు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని మండల విద్యాశాఖ అధికారి రహీమ్ తలిపారు. కోవూరులోని మండల ప్రాథమిక విద్యా వనరుల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యాశాక ఇచ్చిన ఆదేశాల ప్రకారం వేసవి సెలవులు అయిన తర్వాతే తరగతులు నిర్వహించుకోవాలని, అట్లు కాక ఈ సమయంలో విద్యార్థులను ఇబ్బంది పెట్టేలా తరగతులు నిర్వహిస్తే అటువంటి ప్రవేట్ పాఠశాలలపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే అధినేతలు

కోవూరు, మే 28 ప్రభాతవార్త : కోవూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీ రామారావు శత జయంతి సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే అధినేతలని, దివంగత నేత ఎన్టీఆర్ పేర్కొన్నారని, ఆయన దృష్టిలో పాలకులంటే ప్రజలకు సేవకులు మాత్రమే అన్నారు. అందుకే ఆయన పరిపాలనలో ప్రజలకు మేలు చేసే ఎన్నో సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వై. నాగరాజు, పార్టీ నేతలు బాలరవి, వెంకట్, వెంకటేశ్వర్లు, రఘురామ్, ఎంపీటీసీ సభ్యులు సునీల్‌రెడ్డి, మురళి, ఫిరోజ్, టవికుమార్, హేమంత్, డి. ప్రసాద్, శివప్రసాద్ ఆచారి, హరిబాబు, గోవిందు, తదితరులు ఉన్నారు.

ఈవోపీఆర్డీకి ఎంపీడీవోగా పదోన్నతి

కోవూరు, మే 28 ప్రభాతవార్త : కోవూరు మండల పరిషత్ కార్యాలయంలో ఈవోపీఆర్డీగా పనిచేస్తున్న కల్పన ప్రకాశం జిల్లాకు ఎంపీడీవోగా పదోన్నతి పొందారు.ఈ సందర్భంగా ఆమెను కోవూరు మండల పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈవోపీఆర్డీగా కల్పన కోవూరులో మంచి సేవలు అందించారు.

ఈ నెల 30 నుంచి కోవూరులో రాష్ట్ర ఓపెన్ చెస్ పోటీలు

కోవూరు, మే 28 ప్రభాతవార్త : కోవూరులోని శ్రీ చైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో ఈ నెల 30,31వ తేదీల్లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఓపెన్ చదరంగం పోటీలను ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర చెస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పి. మస్తాన్‌బాబు తెలిపారు. ఆదివారం కోవూరులో ఆయన మాట్లాడుతూ ఈ ఓపెన్ చెస్ క్రీడాపోటీలకు రాష్ట్ర నలుమూలల నుంచి 200 మందికి పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారన్నారు. ఈ పోటీలో పాల్గొనదలచిన ఆసక్తిగల క్రీడాకారులు 9848147889అనే నెంబర్‌ను సంప్రించి తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు 55,555 రూపాయలు నగదు బహుమతి, 104 బహుమతులు కూడా అందజేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్,త తదితరులు ఉన్నారు.

అల్లూరులో ఎన్టీఆర్ శతజయంతి

అల్లూరు, మే 28 ప్రభాతవార్త: నందమూరి తారక రామారావు శతజయంతి కార్యక్రమాన్ని ఆదివారం అల్లూరు మండల టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు పేద ప్రజలకు ఎన్నో సేవలు చేశారని తెలిపారు.శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటున్న తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ స్థానం సుస్థిర స్థానమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బండి శ్రీనివాసులురెడ్డి, బుర్లా కృష్ణారెడ్డి, అలగర రమణయ్య, బిట్రగుంట చైతన్య, రామకృష్ణ, రామిశెట్టి కృష్ణచైతన్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్‌టిఆర్ 100జయంతి వేడుకలు

మర్రిపాడు,మే28ప్రభాతవార్త: మండల కేంద్రమైన మర్రిపాడులో తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, నవరస నటనా సార్వభౌముడు నందమూరి తారకరామారావు జయంతి ఉత్సవాలను టిడిపి యువనాయకులు ముప్పాళ్ళ వెంకటచౌదరి, గంగినేని ప్రసాద్‌చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేసి , కేక్‌కట్‌చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ తక్కువ సమయంలో పార్టీని స్థాపించి పేదలకోసం ఎన్నో బృహత్తర సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలాచారన్నారు. కిలో ఒక్కరూపాయకు బియ్యం, ప్రజలు తమ అవసరాలు నిమ్మిత్తం దూర ప్రాంతాలకు వెళ్ళకుండా మండలాల ఏర్పాటు చేసిన ఘనత ఎన్‌టిఆర్‌దేనన్నారు. అనంతరం మజ్జిగ ప్యాకెట్లను , అరటివండ్లు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో గంగినేని హర్షవర్ధన్‌చౌదరి, ఆరికట్ల నాగేంద్రచౌదరి, చంద్రపవన్‌చౌదరి , మోక్షిత్‌చౌదరి, వెంకి, సురేష్‌చౌదరి, , ఎన్‌టిఆర్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గంధం ఔదార్యం

వింజమూరు,మే28ప్రభాతవార్త :వింజమూరులోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్యకేంద్రంలో అటెండర్‌గా పనిచేస్తున్న గంధం వెంకటరావ్ ఆసుపత్రికి వచ్చే రోగులు అవరార్ధం ప్రభుత్వం మంజూరు చేసిన ఎక్స్ రే మిషన్‌కు అవసరమైన ఎక్స్ రే ఫిలిమ్ స్టాండ్‌ను వెంకట్రావ్ 8వేల రూపాయలు తన సొంత నిధులను వెచ్చించి ఆసుపత్రికి విరాళంగా అందజేశారు. ఆసుపత్రి అభ్యున్నతిపట్ల ఔదార్యం చూపిన వెంకట్రావ్‌ను ఆసుపత్రి డిడిఒ డాక్టర్ శ్వేతాబిల్లా, సివిల్ అసిస్టెంట్ సర్జన్ గున్నం మధుసూధన్‌రెడ్డి, ఫిజియో థెరపిస్ట్ సబితా ఎస్తేర్ , ఇతర సిబ్బంది వెంకట్రావ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

ఘనంగా ఎన్‌టిఆర్ శతజయంతి వేడుకలు

వింజమూరు,మే28ప్రభాతవార్త: మండలంలోని సోమశిల లో ఆదివారం తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు , మాజీముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు శతజయంతి వేడుకలను టిడిపి నాయకులు పార్థసారధి నాయుడు, రంతుల్లాల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ నందమూరి తారకరామారావు శతజయంతి వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. జగన్‌ప్రభుత్వంపై విసుగెత్తిన ప్రనజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. అనంతరం ఎన్‌టిఆర్ అమర్‌రహే , తెలుగుదేశం వర్ధిల్లాలి, నారా చంద్రాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదం చేశారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు సాంబయ్యనాయుడు, ముక్కు పుల్లయ్య, గౌసియా, సోమిశెట్టి సుబ్బారావు, ఎన్‌టిఆర్ అభిమానులు , టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

మహానాడుకు కోటి రూపాయల విరాళం అందజేసిన కావ్య

కృష్ణారెడ్డి చంద్రబాబు ప్రశంసలు అందుకున్న కృష్ణారెడ్డి

కావలి, మే 28 ప్రభాతవార్త:ప్రముఖ పారిశ్రామికవేత్త, కావ్య ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ మహానాడుకు కోటి రూపాయలు విరాళం అందజేసి టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసలు అందుకున్నారు. రాజమండ్రిలో జరిగిన మహానాడులో విరాళాలు అందజేసిన దాతల పేర్లు చంద్రబాబే స్వయంగా చదివారు. ఈ విరాళాలలో పలువురు 30 లక్షలకు మంచి ఎవరు ఇవ్వలేదు. కావలికి చెందిన పారిశ్రామికవేత్త, యువరాజకీయ నేత సంచనాలకు మారుపేరుగా పేరు తెచ్చుకున్న కావ్య కృష్ణారెడ్డి ఎవరు ఊహించని రీతిలో కోటి రూపాయలు మహానాడుకు విరాళం ఇచ్చి చర్చకు తావిచ్చారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలలో ఏ నోట విన్నా కావ్య కోటి మాటే వినిపించడం రాజకీయ సంచలనం సృష్టించింది. దీంతో కావ్య టిడిపిలో చేరుతారన్న ప్రచారం ఈ విరాళంతో నిజమైందని వివిధ పార్టీల రాజకీయ నాయకులు బహిరంగంగా చెబుతున్నారు. ఆయన కావలి, ఉదయగిరి నియోజకవర్గాలకు టిడిపి అభ్యర్థిగా పోటీ చేయాలన్న తలంపుతో ఏడాదిగా చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌లతో చర్చలు జరుపుతున్నారన్న ప్రచారం కూడా లేకపోలేదు.

ఈ రెండు నియోజకవర్గాలలో ఏ నియోజకవర్గానికైనా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఆయన రంగం సిద్ధం చేసుకున్నట్లు కూడా ప్రచారం సాగుతోంది. త్వరలో టిడిపి తీర్థం పుచ్చుకొని చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌ల ఆశీస్సులతో రానున్న ఎన్నికలలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ ఖాయమన్న ప్రచారం కూడా సాగుతోంది. కోటి రూపాయలు దారాళంగా మహానాడుకు విరాళం అందజేసి రెండు తెలుగు రాష్ట్రాలలోని తెలుగుదేశం పార్టీ శ్రేణుల్ని కావలి కావ్య కృష్ణారెడ్డి ఆకర్షించారు.

నమ్మించి కోట్లలో మోసం చేసి పరారైన వ్యక్తిపై చర్యలు చేపట్టని పోలీస్

కావలి, మే 28 ప్రభాతవార్తకావలి పట్టణానికి చెందిన వైసిపి నాయకుడు, శ్రీ సోమనాధ్ స్టీల్స్ అండ్ సిమెంట్ వ్యాపారి ఆమసాల రాజారమేష్‌బాబు పలువురిని నమ్మించి దాదాపు నాలుగైదు కోట్ల రూపాయల డబ్బులు తీసుకొని మోసం చేసిన వ్యక్తిపై పోలీసులు సకాలంలో చర్యలు చేపట్టలేదని బాధితులు వాపోయారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డబ్బు ఇచ్చి మోసపోయిన బాధితులు భాస్కరుని బదరీనారాయణ, గుర్రం వెంకట సురేంద్ర, ప్రకాష్, కొండా వెంకట సుబ్బమ్మ, మస్తాన్, కొమ్మూరు కిరణ్, కొండా సామ్రాజ్యమ్మ, మాధవ, పులుగు గోపి, ప్రతాప్‌కుమార్, నరసింహులు, తదితరులు పాల్గొని మాట్లాడారు. కావలి పట్టణ ఐదులాంతర్ల సెంటర్‌లో సిమెంటు, స్టీలు వ్యాపారం చేస్తున్న వైసిపి నేత రాజారమేష్‌బాబు ప్లాట్లు ఇస్తామని కొందరికి, అధిక వడ్డీలు చెల్లిస్తానని నమ్మించి అప్పులు తీసుకున్నాడన్నారు. దాదాపు ఐదారు కోట్ల రూపాయలు దండుకొని పరారయ్యాడన్నారు. ఇది తెలుసుకొని బాధితులు కావలి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

వెంటనే అతనిని పట్టుకొని బాధితులకు న్యాయం చేయాలని పోలీసులను ప్రాధేయపడటం జరిగిందన్నారు. పోలీస్ అధికారులు సకాలంలో చర్యలు చేపట్టకపోవడంతో ఈ వ్యాపారి కనపడటం లేదన్నారు. కరోనా సమయంలో వ్యాపారాలు లేకపోవడంతో వున్న డబ్బుల్ని వడ్డీకి ఇస్తే నెలనెల వచ్చే వడ్డీతో బ్రతకవచ్చునని ఆశపడ్డామన్నారు.అయితే రాజారమేష్ అందరిని మోసం చేసి ఊరు వదిలిపెట్టి వెళ్లిపోయాడన్నారు. ఆయనకు వున్న ఆస్తులు కూడా పథకం ప్రకారం కొన్ని అమ్ముకొని మరికొన్ని ఆస్తుల్ని బ్యాంకుల్లో కుదవ పెట్టి డబ్బులు తీసుకున్నాడన్నారు. కొన్ని ప్లాట్లు డబల్ రిజిస్ట్రేషన్ చేసి మోసం చేశాడన్నారు. గత మూడు నెలల క్రితం పోలీసులకు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఓ మహిళ కన్నీటి పర్యంతం రోదించింది. డబ్బులు తీసుకొని పరారయ్యాడన్న విషయం తెలుసుకొని ఇద్దరు తట్టుకోలేక మృతి చెందారన్నారు.

ఎక్కువ శాతం మంది డబ్బులు ఇచ్చినవాళ్ళంతా పేదలన్నారు. ఇప్పటికైనా పోలీస్ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయకపోతే తమ బ్రతుకులు రోడ్ల పాలవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు సకాలంలో స్పందించి పట్టుకొని వుండి వుంటే బాధితులకు చాలా వరకు న్యాయం జరిగేదన్నారు. జిల్లా ఎస్పీకి కూడా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

ప్రాథమిక స్థాయి నుంచి పోటీతత్వాన్ని అలవరుచుకోవాలి

కోవూరు, మే 28 ప్రభాతవార్త : ప్రతి విద్యార్థి ప్రాథమిక స్థాయి నుంచి పోటీతత్వాన్ని అలవరుచుకోవాలని జనవిజ్ఞాన వేదిక నేత , ఉపాధ్యాయుడు లైబ్రేరియన్ డి. సురేంద్రరెడ్డి తెలిపారు. కోవూరులోని శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఆదివారం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రంథాలయంలో పుస్తక పఠనంపై దృష్టి పెడితే వారి మేదస్సు ఎంతో పదును పడుతుందన్నారు. ఈ గ్రంథాలయంలో ఎందరో మహనీయులకు సంబంధించిన గ్రంథాలు ఉన్నాయని, అటువంటి వాటిని చదివి స్ఫూర్తిని పొందాలన్నారు. ఇష్టపడి ఏ పని చేసినా అది ఎవరికీ ఇబ్బంది కలగదన్నారు. చదవడం, రాయడంపై దృష్టి పెట్టాలన్ది పి. రంగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాఠకులు ఉన్నారు.

జిల్లాలో ఏ-గ్రేడ్‌లో కోవూరు సామాజిక ఆరోగ్య కేంద్రం

కోవూరు, మే 28 ప్రభాతవార్త : కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రం రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ముందంజలో ఉంది. ఈ ఆసుపత్రిలో డాక్టర్ విజేత సూపరింటెండెంట్‌గా , బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఈ ఆరోగ్య కేంద్రం రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కాకుండా కాన్పులు, కుటుంబ నియంత్రణ, తదితర విభాగాల్లో మంచి పేరు రావడంతో గత సంవత్సరకాలంగా జిల్లాలోనే ఈ సామాజిక ఆరోగ్య కేంద్రం ఏ-గ్రేడ్‌లోనే ఉంది. క్రమం తప్పకుండా రోగులకు మెరుగైన వైద్యసేవలతో పాటు కాన్పులు, కుటుంబ నియంత్రణలో ప్రతి నెల ముందంజలోనే ఉన్నారు. రాష్ట్రంలో ఉన్న 180 సామాజిక ఆరోగ్య కే ంద్రాల్లో కోవూరు సామాజిక ఆరోగ్య కేంద్రం రోగులకు అందించే మెరుగైన సేవల్లో 5వ స్థానంలో ఉండడం గమనార్హం. ముఖ్యంగా ఈ ఆసుపత్రిలో గతంతో పోలిస్తే ప్రస్తుతం రోజే ఓపీకి వచ్చే రోగుల సంఖ్య నానాటికి పెరిగిపోతూనే ఉంది. ఆసుపత్రి పరిసరాలను కూడా పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేస్తూ మంచి ఫలితాలను అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఆసుపత్రికి వైద్యుల సంఖ్య మరికొంత పెంచేలా జిల్లా అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

సమిష్టి కృషితోనే ఏ-గ్రేడ్- డాక్టర్ విజేత, ఆసుపత్రి సూపరింటెండెంట్

కోవూరు సామాజిక ఆరోగ్య కేంద్రం తరచుగా ఏ-గ్రేడ్‌లో ఉండడమే కాకుండా రాష్ట్రంలో 5వ స్థానంలో ఉండడం సమిష్టి కృషియేనని తెలి పారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం తమ ఆరోగ్య కేంద్రంలో రోగులకు సకాలంలో మెరుగైన వైద్యసేవలను అందిస్తున్నామన్నారు. పారిశుధ్య ి బ్బంది వలన ఆసుపత్రి పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంటు న్నాయన్నారు. కరోనా సమయంలో కూడా తమ కేంద్రంలో నర్సులు, వైద్యుల సహకారంతో మెరుగైన సేవలు కూడా అందించామన్నారు.

తెలుగుజాతి గర్వించదగ్గ మహానేత ఎన్టీఆర్

నెల్లూరు మే 28, ప్రభాతవార్త-వైద్యం దివంగత నందమూరి.తారకరామారావు తెలుగుజాతి గర్వించదగ్గ మహోన్నత నేతని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి కొనియాడారు. ఆదివారం నగరంలోని మూలాపేటలో 39, 40వ డివిజనుల క్లస్టర్ ఇన్‌చార్జ్ అన్నంగి.ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలో కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి, తాళ్ళపాక.అనూరాధలు పాల్గొని ఎన్టీఆర్ విగ్ర హానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఎన్టీఆర్ సినిమా కోసం ఉదయాన్నే క్యూలైన్‌లో నిలబడి తొలిరోజు తొలి ఆటను చూసేవాడినని ఆయన గుర్తు చేసుకున్నారు. ఆ అభిమానమే బాలయ్యబాబుతో సానిహిత్యాన్ని పెంచిందన్నారు. రామారావు గురించి వివ రించాలంటే రోజంతా సరిపోదని, సినిమాల్లో, రాజకీయాల్లో ఆయనకు ఆయనే సాటి లేరన్నారు. ఆయన మకుటంలేని మహారాజుగా వెలుగొందారనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదన్నారు. అనంతరం అభి మానులతో కలిసి కేకు కట్ చేశారు. పేదలకు అన్న వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్, డివిజన్, యూనిట్ ఇన్‌చార్జ్, బూత్ ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఒకే రోజులో విజయవంతంగా 13 మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు

నెల్లూరు మే 28, ప్రభాతవార్త-వైద్యం ఒకే రోజులో 13మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా చేసినట్లు అపోలో ఆసుపత్రి ఆర్థోపెడిక్ సీనియర్ కన్సల్టెంట్, రోబోటిక్ నీరీప్లేస్‌మెంట్ సర్జన్ వైద్యుడు మదన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని చిల్డ్రన్ పార్కు సమీపంలో ఉన్న ఆ ఆసుపత్రిలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మదన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మహానగరాలకే పరిమితమైన మోకాళ్ళ మార్పిడి, రోబోటిక్ సర్జరీని నెల్లూరు అపోలో సూపర్ స్పెషాలిటీలో అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. గతంలో నిర్వహించే మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలో అనేక ఇబ్బందులు ఉండేవన్నారు. అయితే రోబోటిక్ మోకాలి మార్పిడి సర్జరీ ద్వారా ఖచ్చితత్వంతోపాటు, రోగి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండడం, నొప్పి కోత తక్కువగా ఉండడం, రోగి త్వరగా కూడా కోలుకోవడం జరుగుతుందన్నారు. రోబోటిక్ సర్జరీలో ముందుగా కంప్యూటర్లో 3డి నమూనాను రూపొందించుకుని రోగికి సిటీస్కాన్ ఆధారంగా ఏభాగంలో ఆపరేషన్ చేయాలో తెలుసుకుని రోబోటిక్ ఆర్మ్ అసిస్టెండ్ టెక్నాలజీతో వైద్యులు శస్త్రచికిత్సను చేస్తారన్నారు. జిల్లా ప్రజలు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టికేఆర్‌తో సాఫ్ట్ టిష్యూ మేనేజ్‌మెంటు, చికిత్స అనంతరం త్వరితగతిన డిశ్చార్జి అవ్వొచ్చన్నారు. ఈ సమావేశంలో ఆ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ శ్రీరామ్‌సతీష్, ఆర్థోపెడిక్ విభాగ వైద్యులు వివేకానందరెడ్డి, శశిధర్‌రెడ్డి, షాహల్‌లు పాల్గొన్నారు.

టీడీపీ ఎస్సీసెల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా శశి, నారాయణ

నెల్లూరు మే 28, ప్రభాతవార్త-వైద్యం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీముఖ్యమంత్రి నారా. చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు కింజెరపు.అచ్చెన్నాయుడ ఆదేశాల మేరకు టీడీపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా తాలూరి.శశికుమార్, ప్రధాన కార్యదర్శిగా చికోలు.నారాయణలను నియమిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి ఆదివారం ఒ ప్రకటనలో పేర్కొన్నారు.

త్రాగునీటి సమస్యకు లక్ష ఇచ్చిన ఎమ్మెల్యే మేకపాటి

సంగం మే 28 ప్రభాతవార్త సంగం మండలంలో గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటిస్తున్న సందర్భంగా సంగం మండలం పెరమన పంచాయితీ పరిధిలోని జంగాల దొరువు గ్రామంలో త్రాగునీటి కిఇబ్బందిగా ఉందని వాటర్ ట్యాంకు మరమ్మత్తులకు గురైన విషయం గ్రామస్తులు ఆత్మకూరుశాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది.వెంటనే స్పందించిన ఎమ్మెల్యేఆత్మకూరు డెవల ప్‌మెంట్ ఫారం నిదుల నుండి లక్షరూపాయాలు అందజేసి వెంటనే త్రాగునీటిని పునరుద్ ంచాలని సూచించారు. సమస్య చెప్పిన వెంటనే లక్షరూపాయాలు అందజేసిన శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డికి ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులుపులగం శంకర్‌రెడ్డి,కంఠాబత్తినరఘునాదరెడ్డి, సొసైటీ అధ్యక్షులు పందిళ్లపల్లి శికుమార్‌రెడ్డి,మాజీ జడ్‌పిటిసి సభ్యులు ఎం. దేవసహాయం పలువురు వైసిపి నాయకులుకార్యకర్తలున్నారు.

అట్టహాసంగా రావూస్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు

నెల్లూరు,మే28 ప్రభాతవార్త-విద్య ఆదివారం నగరంలోని స్థానిక కస్తూరిదేవి గార్డెన్స్‌లో రావూస్ డిగ్రీ కళాశాల వార్షికోత్స వ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథులుగా రావూస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వై.కోటేశ్వరరావు, కరస్పాండెంట్ వై.కృష్ణవేణి, డైరెక్టర్ వై.శివసంకేత్‌లు పాల్గొని జ్యోతి ప్రజ్వల గావించి కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ కోటేశ్వరావు మాట్లాడుతు తమ విద్యాసంస్థలో విద్యార్థులకు చదువుతోపాటూ ఉత్తమ మైన క్రమశిక్షణ, సమాజం పట్ల సేవ వంటి వాటిని బోధించటం జరుగుతుందన్నారు. అలాగే తమ విద్యార్థులు చదువులతోపాటూ క్రీడులు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా ప్రధమస్థానాన్ని సాదించటం గర్వకారణమన్నారు. ప్రతి విద్యార్థి ఉద్యోగిగా మారాలన్నదే తమ దే య్యమని తెలిపారు. డైరెక్టర్ శివసంకేత్ మాట్లాడుతు డిగ్రీ నుండి పీజీ వరకు అన్నీ పరీక్షల్లో, పోటీ పరీక్షల్లో, ప్రాంగణ ఎంపికల్లో తమ విద్యార్థులే అత్యుత్తమంగా నిలువటం జరుగు తుందన్నారు. ఇందుకోసం కృషిచేస్తున్న సంస్థ ఉద్యోగులు, అధ్యాపకులకు ధన్యవాదాలు తెలిపారు. విద్యా ర్థుల తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము కానివ్వబోమని హామీ ఇచ్చారు. అనంతరం ఇటీ వల ఏసీస్టేడియంలో నిర్వహించిన క్రీడోత్స వాల్లో ఉత్తమంగా నిలిచిన విద్యార్థులకు, అకడమిక్‌లో ఉత్తమంగా రాణించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శి ంచిన సాం స్కృతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యాసంస్థల సిఈఒ ఎన్.శివారెడ్డి, డీన్. పి.సుందర , ప్రిన్సిపాల్ షరీఫ్ , అధ్యాపకులు, సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ భారతరత్న ఇవ్వాలి

ఉదయగిరి మే 28 ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని బస్టాండ్ సెంటర్‌లో విశ్వవిఖ్యాత నటసా ర్వభౌమ నందమూరి తారకరామారావు శతజయంతి కార్యక్రమాన్ని తెలుగుదేశం నాయకులు అట్టహాసంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఉదయగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు సందిరెడ్డి రామారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వందకేజిల కేకును కట్ చేసి తెలుగుదేశం పార్టీ అభిమానుల మధ్య ఎన్‌టిఆర్ వందోవ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలుగుజాతి ఖ్యాతిని,ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి నందమూరి తా రకరామారావు అని కొనియాడారు. పేద పట్ల అంకితభావంతో ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టి అటు సిని రంగంలో,ఇటు రాజకీయరంగంలో రారాజుగా వెలుగొందిన మహోన్నత వ్యక్తి నందమూరి తారకరామారావు అని ఆయన కొనియాడారు.ఇటువంటి మహానీయుడికి భారతరత్న ఇవ్వాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

వైభవంగా శ్రీగంగమ్మతల్లి గ్రామోత్సవం

అనంతసాగరం,మే28ప్రభాతవార్త: మండలంలోని సోమశిలలో గౌతమబుద్ధ నగర్‌లో శనివారంరాత్రి శ్రీగంగమ్మతల్లి గ్రామోత్సవం వైభవంగా జరిగింది. టిడిపి సీనియర్ నాయకులు పాతపాటి మధు సూధన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా ఈకార్యక్రమంలో పాల్గొని గ్రామ దేవత గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అంది స్తానని ఆలయ కమిటీ సభ్యులకు ఆయన హామీ ఇచ్చారు. అనంతరం శ్రీగంగమ్మతల్లిని పురవీధుల్లో ఊరే గించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

'కాకర్ల' సేవలకు చంద్రబాబు అభినందన

వింజమూరు,మే28ప్రభాతవార్త: ఉదయగిరి నియోజకవర్గంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కాకర్ల సురేష్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను గుర్తించి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శాలువాలతో సన్మానించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు శతజయంతి సందర్భంగా రాజమండ్రిలో జరుగుతున్న మహానాడుకు హాజరైన కాకర్ల సురేష్‌ను మహానాడు 2వరోజు ఎన్‌ఆర్ఐ కోటాలో వేదికపైకి ఆహ్వానించి సన్మానించారు. కాకర్ల చేపడుతున్న సేవా కార్యక్రమాలను టిడిపి నాయకులు ఆయా నియోజకవర్గాల్లో చేపట్టి ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలన్నారు. పార్టీ అభివృద్ధికోసం కష్టపడే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ కృషిచేసి 2024లో టిడిపి జెండాను ఎగురవేసేలా చూడాలన్నారు. అనంతరం చంద్రబాబునాయుడుకు కాకర్ల సురేష్ పార్టీ కి ఫండ్‌గా 20లక్షల రూపాయలను అందించారు.

చంద్రబాబుని మర్యాదపూర్వకగా కలిసిన పట్టాభిరామిరెడ్డి

నెల్లూరు మే 28, ప్రభాతవార్త-వైద్యం రాజమహేంద్రవరంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న మహా నాడుకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వేమిరెడ్డి.పట్టాభిరామిరెడ్డి శనివారం తరలివెళ్ళారు. ఈ తరుణంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా.చంద్రబాబునాయుడుని మర్యాదపూర్వకంగా పట్టాభిరామిరెడ్డి కలిశారు. శనివారం ఎన్టీఆర్ శతజయంతి కావడంతో చంద్ర బాబునాయుడు పట్టాభిరామిరెడ్డికి శ్రీ కృష్ణుడు వేషధారణలో ఉన్న ఎన్టీఆర్ ఇత్తడి విగ్రహాన్ని అందచేశారు. అనంతరం చంద్రబాబునాయుడు వేమిరెడ్డి.పట్టాభిరామిరెడ్డిని శాలువాతో సత్కరించాడు.

వింజమూరులో ఎన్‌టిఆర్ శతజయంతి వేడుకలు

వింజమూరు,మే28ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి, తెలుగు కళామతల్లి ముద్దుబిడ్డ స్వర్గీయ ఎన్‌టిరా మారావు శతజయంతి వేడుకలను వింజమూరు తెలుగుదేశంపార్టీ మండల నాయకులు పాతబస్టాండు సెంట ర్‌లో ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక పాతబస్టాండు సెంటర్‌లో టిడిపి జెండా దిమ్మెవద్ద భారీ కేక్‌ను ఏర్పాటు చేసి కట్‌చేసి పంచిపెట్టారు. ఈసందర్భంగా ఉదయగిరి మాజీ మార్కెట్‌కమిటీ చైర్మెన్ దం తులూరి వెంకటేశ్వరరావ్, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డిలు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీ దాకా చాటి చెప్పిన ఘనత నందమూరి తారకరామారావుకు దక్కిందన్నారు. సినీ, రాజకీయ రంగాల్లో తనకుతానే సాటి అని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అన్నారు. ముఖ్యమంత్రిగా ఎన్‌టిఆర్ పాలనలో బడుగు, బలహీనవర్గాల శ్రేయస్సే ధ్యేయంగా పాలన అందించి పేద ప్రజల అభ్యున్నతికోసం కృషి చేసిన ఘనత ఎన్‌టిఆర్‌కే దక్కుతుందన్నారు .అలాంటి మహావ్యక్తి జయంతి వేడుకలను జరుపుకోవడం తెలుగువారి అదృష్టమన్నారు. ఈకార్యక్రమంలో గణపం సుదర్శన్‌రెడ్డి , షేక్ ఖా జావలి, గంగపట్ల వెంగయ్య, ఆరికొండ శ్రీనివాసులు, ఎం.ఎస్.నాయుడు, పెద్దేటి చెన్నయ్య, తిరుపతాచారి, రవి, రామ్మోహన్, మహేష్, గోసు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

వింజమూరు,మే28ప్రభాతవార్త: మర్రిపాడు మండలంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక ఆంధ్రరాష్ట్ర టైగర్ ఉసురుపాటి బ్రహ్మన్న ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా కోకన్వీనర్ అమ్మనబ్రోలు వెంకటాద్రి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎంపిక చేశారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షుడిగా సంటయ్య, ఉపాధ్యులుగా కుంట ఆదిమూర్తి, కన్నెమరకల చిన్నసుబ్బరాయుడు, ప్రధాన కార్యదర్శిగా సత్యాల చిన్నరాయుడు, కోశాధికారిగా పోలిచర్ల ఆనందరావ్, కార్యదర్శిగా బోయినపల్లి శీను , పొదిలి పెంచలయ్య, వడ్డపల్లి రమణయ్య, కొలకాని వెంకట రత్నం, కొప్పోలు వెంకటయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసమావేశంలో జిల్లా కన్వీనర్ బెల్లంకొండ గోపి మాదిగ పాల్గొని మాట్లాడుతూ జాతికి ఎస్సీ రిజర్వేషన్లు 30సంవత్సరాలు ఒక అబద్ధాన్ని నమ్మి అధికార పార్టీలకు దూరం అవుతూ రిజర్వేషన్లకు ,మన హక్కులకు దూరమవుతున్నామన్నారు. ఇప్పుడు ఆ అబద్ధానికి స్వస్తి చెప్పి జాతి సింహం ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ నాయకత వంలో ఎస్సీ రిజర్వేషన్లు సాధించుకుందామని , జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సంరోజున విజయవాడలో జరిగే సభకు లక్షలాదిమంది మాదిగలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

శ్రీ అంకమ్మతల్లి దేవాలయ పున:నిర్మాణానికి భారీ విరాళం అందజేత

కందుకూరు,మే28,ప్రభాతవార్త కందుకూరు పట్టణంలోని గ్రామదేవతలలో అగ్రగామి శ్రీ అంకమ్మతల్లి దేవాలయ పున:నిర్మాణ పనులకు స్థానిక శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో శరవేగంగా జరుగుతున్నాయి.శ్రీ అంకమ్మతల్లి దేవాలయ పునర్నిర్మాణానికి దాతలు,భక్తులు స్పందిస్తూనే ఉన్నారు.దీనిలో భాగంగా ఆదివారం బెల్లంకొండ మాధవరావు ధర్మపత్ని సునీత 25,001రూపాయలు,ఆలయ పున:నిర్మాణ కమిటీ సభ్యులు మదాల మల్యాద్రి,అవుల మాధవరావులకు అందజేశారు.ఈ సందర్భంగా వారికి వారి కుటుంబసభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.

జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసిన అపస్మా నాయకులు

నెల్లూరు,మే28 ప్రభాతవార్త-విద్య జిల్లాలో ప్రయివేట్ పాఠశాలల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం రాత్రి జిల్లా విద్యాశాఖ అధికారిణి గంగా భవానిని అపుసా మ్ నాయకులు కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా అపుస్మా జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్ మాట్లాడుతు ప్రయివేట్ పాఠశాలల రికగ్నైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయ్యాలని కోరటం జరిగిందన్నారు. అలాగే ఆర్ టిఈ యాక్టు వలను ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేయటం జరిగిందన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డిఈఒ రెండురోజుల్లో పాఠశాలల గుర్తింపును రెన్యువల్ చేసే కార్యక్రమాన్ని పూర్తిచేస్తామని హా మీ ఇవ్వటం జరిగిందని తెలిపారు. అపుస్మా రాష్ట్ర సీనియర్ ఉపాధ్యాక్షులు నేతాజీ సు బ్బారెడ్డి, కోశాదికారి పివీ కృష్ణారావు, నియోజకవర్గ అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి, మునీ ంద్ర, తదిత రులుపాల్గొన్నారు.

సుల్తాన్బీబీ గంధమహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

గుడ్లూరు,మే28,ప్రభాతవార్త మండలంలోని తెట్టు గ్రామంలో వేంచేసియున్న సయ్యద్ సుల్తాన్బీబీ అమ్మవారి గంధమహోత్స వం పోస్టర్ను ఆదివారం దర్గా ప్రెసిడెంట్ షేక్.మహబూబ్‌బాషా ఆవిష్కరించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన సుల్తాన్బీబీ అమ్మవారి 131వ గంధమహోత్స వ వేడుకలను జూన్1న అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాదిమంది భక్తులు గంధమహోత్స వానికి హాజరవుతారనిచెప్పారు.గంధమహోత్స వానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీప్రెసిడెంట్‌సయ్యద్ సుల్తాన్,మాజీసర్పంచ్ మస్తాన్బాషా(గౌస్) సుల్తాన్‌భాషా,సుల్తాన్ షరీఫ్ దర్గాకమిటీ సభ్యులు పాల్గొన్నారు.